# On the character and specific features of people's democracy in the countries of the East

# తూర్పు దేశాలలో జనతా ప్రజాస్వామ్యం యొక్క పాత్ర మరియు నిర్ధిష్ట లక్షణాలపై

USSR లోని ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓరియంటల్ స్టడీస్ ఆఫ్ అకాడమీ ఆఫ్ సైన్స్ లో నవంబరు 12నుండి 23వరకు, తూర్పు దేశాలలో జనతా ప్రజాస్వామిక వ్యవస్థ పాత్ర మరియు నిర్ధిష్టలక్షణాల అంశంపై చర్చకు అంకితమైన ఒక శాస్త్రీయ సమావేశం జరిగింది. USSRకు చెందిన ప్రాచ్య అధ్యయనాల శాస్త్రీయ అకాడమీకి చెందిన శాస్త్రీయ అధ్యయన సంస్థ యొక్క చరిత్ర విభాగం మరియూ సోవియట్ కమ్యూనిస్ట్ పార్టీ (బోల్సివిక్కు)కేంద్ర కమిటీలోని సామాజిక శాస్త్రాల అధ్యయన సంస్థ యొక్క విదేశీ రాజకీయ ఆర్ధిక అంశాల అధ్యయన విభాగం కలసి ఈ మహాసభను నిర్వహించాయి. USSR యొక్క శాస్త్రీయ అధ్యయనాల కేంద్రం యొక్క సభ్యుడూ, సమన్వయకర్త అయిన E.M. జుకోవ్, 'తూర్పు దేశాలలో జనతా ప్రజాస్వామ్యం యొక్క నిర్ధిష్ట లక్షణాలు' అనే అంశంపై చేసిన ప్రారంభ ఉపన్యాసంతో ప్రారంభమయ్యింది.

జనతా ప్రజాస్వామ్యం ద్వారా సోషలిజంవైపు వెళ్ళడమనే మార్గం అభివృద్ధిచెందిన పెట్టుబడిదారీ దేశాలకూ అలాగే వెనుకబడిన వలస మరియు పరాధీన దేశాలకూ వర్తిసుందని వక్తలు గుర్తించారు. నాలుగు తూర్పుదేశాలు, జన చైనా రిపబ్లిక్, మంగోలియా ప్రజా రిపబ్లిక్, జనతా ప్రజాస్వామిక కొరియా రిపబ్లిక్,వియత్నాం ప్రజా తంత్ర రిపబ్లిక్ ల ప్రజలు జనతా ప్రజా స్వామిక దేశాలను సృష్టించడం. వాటి ఆవిర్భావానికి, ఈ దేశాలలోని ప్రతి దేశం లోనూ జనతా ప్రజాస్వామ్యపాలన అభివృద్ధి చెందడానికి ఏ అసాధారణ కారణాలు దోహదపడినప్పటికీ, వారి ఆర్ధిక మరియు సాంస్కృతిక స్థాయి అభివృద్ధిలో గణనీయమైన వ్యత్యాసాలు ఉన్నప్పటికీ, ఏది ఏమైనా వారు జనతా ప్రజాస్వామిక ప్రాచ్య దేశాల సమూహంగా తయారయ్యారు. జనతా ప్రజాస్వామిక ప్రాచ్య దేశాల ప్రధాన విశిష్టత చైనా, మంగోలియా, కొరియా, మరియు వియత్నాం లలో జనతా ప్రజాస్వామ్యం ఈ అభివృద్ధి దశలో ఫ్యూడల్ మరియు బూర్జువా ప్రజాస్వామిక విప్లవ, వ్యతిరేక కర్తవ్యాన్ని పూర్తిచేస్తాయి.తక్షణం సోషలిజం నిర్మాణం చెయ్యాలనే దృక్పదాన్ని ముందుకు తేవు. అందుచేత కార్మికవర్గ నియంతృత్వం యొక్క విధులను నిర్వర్తించవు.

వారి ఆర్ధికాభివృద్ధిని, ఫ్యూడలిజం యొక్క అత్యంత అనాగరిక అవశేషాల పరిసమాప్తిని నిరోధించి, ప్రధానంగా ఆసియా జనాభాలో అత్యధికులుగా ఉన్న రైతులపై ప్రతికూల ప్రభావం చూపిన వలసవాద కాడికింద ఇటీవలి వరకూ ఈ దేశాలు అణిగివుండడమే ఈ పరిస్థితులకు ప్రధాన కారణం. గత వలసవాద అణచివేత యొక్క అనివార్య ఫలితమైన ఆర్ధిక, సాంస్కృతిక వెనుకబాటుతనాన్ని అధిగమించడానికి సుదీర్ఘ పరివర్తన కాలం అవసరం. అవి గతంలో సామ్రాజ్యవాద అణచివేతకు గురైనప్పటికీ, ఇంతటి సుదీర్ఘ వలసవాద ఆధిపత్యాన్ని అనుభవించని యూరపు దేశాల జనతా ప్రజాస్వామికాలలో చేసినట్లు, బూర్జువా ప్రజాతంత్ర సంస్కరణల వేగాన్ని పెంచడం ఇక్కడ సాధ్యం కాదు. ఫ్యూడల్ అణిచివేతతో ఎంతో సన్నిహితంగా ముడిపడి ఉన్న పెట్టుబడిదారీ బానిసత్వం యొక్క ప్రభావాలను అధిగమించవలసిన అవసరం తూర్పు దేశాలలోని జనతా ప్రజాస్వామిక పాలన యొక్క పాత్రను నిర్ణయిస్తుంది. తూర్పున ఉన్న జనతా ప్రజాస్వామిక దేశాలు సామ్రాజ్యవాద వ్యతిరేక, కార్మికులను, రైతాంగాన్ని మాత్రమే కాక పట్టణ పెట్టీ-బూర్జువాలను, సామ్రాజ్యవాదుల వైపునుండి వెలుపలి నుండి జరుగుతున్న దాడినుండి జాతీయ స్వాతంత్రానికి రక్షణకోసం, రైతాంగ ఫ్యూడల్ వ్యతిరేక పోరాటానికి మద్దతుగా నిలిచే అన్ని సామాజిక సమూహాలను కలుపుకు పోయే ఫ్యూడల్ వ్యతిరేక శక్తుల విస్తృత సంకీర్ణం ఆధారంగా, సామ్రాజ్యవాద వ్యతిరేకతను, ఫ్యూడల్ వ్యతిరేకతను బహిరంగంగా కలిగి ఉన్నాయి. జనతా ప్రజాస్వామిక తూర్పుదేశాలను ఒక్కటిగా కలిపి మాట్లాడేటప్పుడు వారి మధ్య ఉన్న తేడాలను ఎవరూ మర్చిపోకూడదు. తూర్పు దేశాలలోని జనతా ప్రజాస్వామికాలలోని విశిష్టతలను, లక్షణాలను పరిష్కరించే క్రమంలో 1927 లో J.V. స్టాలిన్ తన రచన

' సమకాలీన విషయాలపై వివరణ'లో ('Notes on Contemporary Themes) [J.V. స్టాలిన్ రచనలు, సంపుటి 9, పేజీ 328] స్టాలిన్ చేసిన మూడు ప్రాథమిక వ్యూహాత్మక లెనినిస్టు సూత్రాలను ఎవరైనా గుర్తుంచుకోవాలి. మంగోలియా ప్రజా రిపబ్లిక్ , కొరియా జనతా ప్రజాస్వామిక రిపబ్లిక్, వియత్నాం ప్రజాస్వామిక రిపబ్లిక్, చైనా ప్రజా రిపబ్లిక్ లలోని జనతా ప్రజాస్వామికాల ప్రత్యేక లక్షణాలను గురించి వక్త ప్రస్తావించి ప్రతి దేశం యొక్క విశిష్టతలను పరిగణనలోకి తీసుకోవలసిన అవసరాన్ని, మరియు వాటి అన్నిటి సమస్యల పరిష్కారాన్నీ ఒకే విధంగా చెయ్యడానికి ప్రయత్నించడం ఎలా ఆమోదయోగ్యం కాదో నొక్కిచెప్పాడు.

జన చైనా రిపబ్లిక్ లోని పరిస్థితిపై ప్రత్యేకించి ఐక్య జనతా ప్రజాస్వామిక సంఘటనను నిర్మించడంలోనూ, వ్యవసాయ రంగ సంస్కరణలలోనూ కమ్యూనిస్టు పార్టీ సాధించిన విజయంపై, వక్త తన ప్రత్యేక దృష్టిని సారించాడు. చైనా విప్లవానుభవానికి గొప్ప ప్రాముఖ్యత ఉంది. భారత కమ్యూనిస్టు పార్టీ, వియత్నాం వర్కర్స్ పార్టీల పత్రాలు చైనా విప్లవం యొక్క ఫలవంతమైన ప్రభావానికి సాక్ష్యం గా ఉన్నాయి. కానీ ప్రతి దేశం లోని జాతీయ విశిష్టతలను మరియు నిర్దిష్ట లక్షణాలను పరిగణనలోకి తీసుకోవాలనే లెనినిస్టు మొదటి సూత్రాన్ని అందరూ గుర్తుంచుకోవాలి, ఇతర ఆసియా దేశాల జనతా ప్రజాస్వామిక విప్లవాలకు చైనా విప్లవాన్ని ఒక నమూనాగా పరిగణించడం ప్రమాదకరం. వారి విప్లవ సైన్యంలో మూర్తీభవించి ఉన్న చైనా విప్లవం యొక్క గొప్ప ప్రయోజనంపై ప్రత్యేకించి జనతా ప్రజాస్వామిక విప్లవాన్ని అనుసరించే ఇతర తూర్పు దేశాలు భరోసా ఉంచడాన్ని ఊహించడం కష్టం. ఇండియా, ఇండోనేషియా, లేదా మరి ఏ ఇతర దేశ ప్రగతిశీల ప్రజలైనా వేలాది తమ సమస్యల పరిష్కారానికి చైనా విప్లవానుభవాన్ని లేదా రష్యాలోని అక్టోబరు విప్లవానుభవాన్ని పరిగణనలోకి తీసుకోరని ఇది సూచించదు. తూర్పు మరియు పశ్చిమ జనతా ప్రజాస్వామిక దేశాలన్నిటికీ మధ్య సామాన్యంగా ఉన్నది, విస్తృత ప్రజానీకాన్ని మేల్కొల్పడం, లెనినిజం బావుటా క్రింద పనిచెయ్యడం, ప్రజా స్వామ్యం కోసం, శాంతి కోసం, సోషలిజం కోసం కార్మికవర్గ నాయకత్వంలో వారి చురుకైన పోరాటం జరపడం. కొరియా విషయంలో అమెరికన్ సామ్రాజ్యవాదం యొక్క నేరపూరితమైన దురాక్రమణ, మధ్య ప్రాచ్యంలో దూకుడుగా కొనసాగుతున్న వలసవాద విధానాలూ, ఆసియాలోని కోట్లాది ప్రజలలో సామ్రాజ్యవాద వ్యతిరేక భావోద్వేగాలను మేల్కొలిపాయి.

భారత కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమం సూచించినట్లు 'కోట్లాది శ్రమజీవులను, కార్మిక వర్గాన్ని, రైతాంగాన్ని, శ్రమజీవులైన బుద్ధిజీవులను, మధ్యతరగతిని మరియు స్వేచ్ఛనూ, తమదేశ స్వాతంత్రాన్ని, మంచి జీవనప్రమాణాల కోసం పరిస్థితులను సృష్టించడాన్ని కోరుకునే జాతీయ బూర్జువా వర్గాన్ని కూడా తమలో ఇముడ్చుకునే' విస్తృత సామ్రాజ్యవాద వ్యతిరేక సంఘటన ఏర్పాటుకు అనువైన పరిస్థితులను ఇది సృష్టిస్తుంది.

వలస దేశాల స్వతంత్ర పోరాటం విజయవంతం కావాలంటే, సామ్రాజ్యవాద వ్యతిరేక ఐక్య సంఘటనను ఏర్పాటు చెయ్యడానికి ప్రథమ ప్రాముఖ్యత ఉన్నదని, జాతీయ విముక్తి ఉద్యమాల అనుభవం తెలుపుతున్నది/చూపుతున్నది. వలస దేశాల జనాభాలో అత్యధికులైన రైతాంగం ఈ సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలలో భాగస్వాములైతే ఈ ఐక్యసంఘటన మరింత శక్తివంతమౌతుంది. వలస, అర్ధ వలస దేశాలలోని జాతీయ విముక్తి ఉద్యమాలలో అతి ముఖ్యమైన అంశాలు వ్యవసాయ రంగ సమస్యల పరిష్కారం, భూస్వామ్య (ఫ్యూడల్) విధానానికి, భూస్వామ్య అవశేషాలకు వ్యతిరేకంగా పోరాటం.

వెనుకబడిన దేశాలలో విప్లవోద్యమ కర్తవ్యాలపై లెనిన్ చేసిన అనేక ప్రకటనలను ఉదహరిస్తూ, భూస్వామ్య విధానాల అవశేషాలను నిర్మూలించడానికి జరిగే పోరాటాలు జరపడం గతం లోనూ ఇప్పుడూ కూడా సామ్రాజ్యవాదంచే అణచివేతకు గురైన దేశాల కార్మిక వర్గం మరియు కమ్యూనిస్టు పార్టీల కర్తవ్యం అని వక్త ఎత్తిచూపాడు.

పరాధీన దేశాలలో జాతీయ బూర్జువావర్గంతో ఒక కూటమి లేదా కనీసం ఒక ఐక్య వేదిక ఏర్పాటు చేసే అవకాశం గురించి, సామ్రాజ్యవాదంతో సన్నిహిత సన్నిహితసంబంధం ఉన్న దళారీ బూర్జువా వర్గాన్ని మినహాయించిన జాతీయ బూర్జువావర్గం అనే భావనను వక్త పరిశీలించాడు, మరియు జాతీయ బూర్జువా వర్గాన్ని బడా బూర్జువా వర్గం, మధ్యతరగతి బూర్జువా వర్గంగా విభజించాడు. మొదటిది భూస్వాములతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉండి, సామ్రాజ్యవాదంతో రాజీ పడే అవకాశం ఉంది, ఆ కారణంగా ఐక్యసంఘటనలో నమ్మదగని తాత్కాలిక సభ్యుడు.

సామ్రాజ్యవాద వ్యతిరేక ఐక్యసంఘటనను అపూర్వమైన రీతిలో ఆసియాలో విస్తరించడం,

జాతీయ విముక్తి విప్లవంలో తన ఆధిపత్యాన్నికలిగిఉన్న వర్గమైన  కార్మికవర్గ ప్రధాన పాత్రను పెంచవలసిన అవసరాన్ని, రైతాంగంతో దాని ఐక్యతను బలోపేతం చేసుకోవలసిన అవసరాన్ని తీవ్రంగా ముందుకు తెచ్చింది. తూర్పు దేశాలలోని సామ్రాజ్యవాద వ్యతిరేక ఐక్యసంఘటనకు కార్మికవర్గ మరియు రైతాంగ ఐక్యతే పునాది.

ఆసియాలోని జనతా ప్రజాస్వామిక దేశాల విజయం, తూర్పు దేశాలలోని జాతీయ విముక్తి ఉద్యమాలకు ఇస్తున్న ప్రోత్సాహం కార్మికుల పాత్రను గట్టిపరచుకోవాలనేదానికి సాక్ష్యంగా ఉన్నది. అనేక ఆసియా దేశాలలోని కమ్యూనిస్టు లేదా వర్కర్స్ (లేదా లేబర్)పార్టీలు ఇప్పటికే ప్రముఖ రాజకీయ శక్తిగా కోట్లాది శ్రామిక ప్రజల గుర్తింపును పొందాయి. కానీ కార్మికవర్గ నాయకత్వానికై జనతా ప్రజాస్వామిక దేశాలలోనే కాక వలస, అర్ధవలస తూర్పు దేశాలలో కూడా డిమాండ్లు నిరంతరం పెరుగుతున్నాయి.

సోవియట్ యూనియన్ మరియు స్టాలిన్ల పట్ల గొప్ప గౌరవం మరియు గుర్తింపు, జనతా ప్రజాస్వామ్యానికి, జాతీయ విముక్తికి, శాంతికి తాము జరిపే పోరాటాల పట్ల తూర్పు దేశాల విస్తృత ప్రజానీకాన్ని ఉత్తేజితులను చేస్తున్నది. E.M. జుకోవ్ నివేదికపై చర్చలో 16మంది మాట్లాడారు. తజకిస్తాన్ ' I.S. బ్రాగిన్స్కి, Phd, A.M. డైకోవ్ మరియు G.N. వొఇటిన్స్కి, బాచిలర్ ఆఫ్ సైన్స్, I.Y. లాట్కిన్ , B.N. నికిఫోరోవ్, A.N. అజ్యనోవ్, A.I. స్తాడిట్సెంకో, P.P.జారిట్సినా, L.A. సికిర్యాన్స్కయా, G.B. ఎరెమ్బర్గ్, V.V. బలబూషివిశ్చి, G.V. అష్టఫ్యేవ్, A.N. ఖెఇఫెట్స్, కల్నల్ A.A. మార్టినోవ్, అకాడమీ ఆఫ్ సోషల్ సైన్సెస్ లో చేరాలని కోరిక ఉన్న CPSU(b) కేంద్రకమిటీ లోని Yu.P. నసేంకో, ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆసియన్ స్టడీస్ ఆఫ్ ద అకాడమీ ఆఫ్ సైన్సెస్ ఆఫ్ USSR, యొక్క ఉద్యోగి  G.I. లెవిన్సన్లు అకాడమీ ఆఫ్ సైన్సెస్ యొక్క సంబంధిత సభ్యులు.

ఈ చర్చలలో పాల్గొన్న కామ్రేడ్స్ తూర్పు దేశాల లోని జనతా ప్రజాస్వామ్యాల పాత్ర మరియు విశిష్టతలకు సంబంధించిన ప్రశ్నలనే కాక ఇంకా వారి వ్యవస్థాపన, అభివృద్ధి,జనతా ప్రజాస్వామిక విప్లవాలను సోషలిస్టు విప్లవాలుగా మార్చడానికి గల భవిష్యత్ ద్రుక్పదాలపై అనేక ప్రశ్నలు లేవనెత్తారు.

# చర్చకు సంబంధించిన ప్రధాన ప్రశ్నలు

1. పాశ్చాత్య మరియు తూర్పు (ప్రాచ్య) దేశాల జనతా ప్రజాస్వామికాలలో ఉన్న సాధారణలక్షణాలు, తూర్పు(ప్రాచ్య) దేశాలలో  వాటి ప్రత్యేకతలు;
2. ప్రజాదరణ పొందిన పాలనా, కార్మికవర్గం గతంలో కానీ ఇప్పుడు కానీ లేని దేశాలలో జనతా ప్రజాస్వామిక వ్యవస్థ యొక్క ప్రత్యేక  లక్షణాలు;
3. రాజకీయ అధికార జనతా ప్రజాస్వామిక రూపం యొక్క మూలాలు;
4. చైనా విప్లవ ప్రాముఖ్యత మరియూ ఇతర తూర్పు దేశాలలో దాని అనుభవాలను ఆచరించడానికి అనుసరించవలసిన వివిధ మార్గాలు;
5. చైనా మరియూ భారతదేశాలకు సంబంధించి అనుసరించవలసిన పెట్టుబడిదారీయేతర అభివృద్ధి మార్గం గురించిన అంశం/ ప్రశ్న;
6. జనతా ప్రజాస్వామిక విప్లవాన్ని సోషలిస్టు విప్లవం స్థాయికి పెంచవలసిన దాని గురించిన అంశం/ ప్రశ్న.

# 1. పశ్చిమ మరియు తూర్పు దేశాల  జనతా ప్రజాస్వామికాలలో సాధారణ అంశాలు మరియూ తూర్పు దేశాలలో దాని ప్రత్యేకతలు

తూర్పు దేశాల జనతా ప్రజాస్వామికాల నిర్దిష్ట లక్షణాలనూ పాత్రనూ నిర్ణయిస్తూ ప్రధాన వక్త చిత్రించిన ప్రధాన సూత్రాన్ని/ సిద్ధాంతాన్ని ఎక్కువ మంది వక్తలు అంగీకరించారు. సోవియట్ యూనియన్ దృఢపడడం వలన, USSRలో సోషలిజం విజయం సాధించడం వలన, ఫాసిస్టు జర్మనీ మరియు సామ్రాజ్యవాద జపాన్లపై సోవియట్ ప్రజలు సాధించిన విజయం వలన అంటే సోవియట్ యూనియన్ మరింత దృఢపడిన పరిస్థితులలో సామ్రాజ్యవాద శిబిరం యొక్క శక్తిని అణగదొక్కిన పరిస్తితులలో (మర్టినోవ్,  పాశ్చాత్య మరియు తూర్పు దేశాల రెండింటిలోనూ జనతా ప్రజాస్వామికాలన్నిటికీ సాధారణంగా ఉన్న ప్రధాన లక్షణాలను నొక్కి చెప్పడానికి అవసరమైనదిగా భావించిన జనతా ప్రజాస్వామిక వ్యవస్థలు దృఢమైన చారిత్రక పరిస్థితులలో ఆవిర్భవించాయి.

ఖెఇఫెట్జ్, సికిర్యన్స్కయా); రెండవది, సోషలిజం వైపు అభివృద్ధి చెందాలనే లక్ష్యాన్ని నెరవేర్చే ఒక తాత్కాలిక వ్యవస్థ జనతా ప్రజాస్వామ్యం.(డైకోవ్, నికిఫోరోవ్, మార్టినోవ్); మూడవది, అది తన మొదటి దాస అభివృద్ధిలో సామ్రాజ్యవాద వ్యతిరేక, భూస్వామ్య వ్యతిరేక కర్తవ్యాలను నిర్వహిస్తుంది మరియు సామ్రాజ్యవాద వ్యతిరేక, భూస్వామ్య వ్యతిరేక విస్తృత ఐక్య సంఘటనపై ఆధారపడి ఉంటుంది (నికిఫోరోవ్).

తూర్పు లేదా పశ్చిమ దేశాలలో ఎక్కడ స్థాపించబడినా ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవలసిన, కార్మికవర్గ నియంతృత్వం యొక్క విధులను నిర్వర్తించగల స్థితిలో ఉన్న జనతా ప్రజాస్వామ్య పాలన యొక్క ప్రత్యేక లక్షణాలను L.N. ఖెఇఫెట్స్ ఎత్తి చూపారు. మరియూ, పాశ్చాత్య దేశాలలోని జనతా ప్రజాస్వామికాల ప్రారంభ స్థానం కూడా అయిన కార్మికవర్గ మరియూ రైతాంగ విప్లవ ప్రజాతంత్ర నియంతృత్వ విధులను తూర్పు దేశాలలోని జనతా ప్రజాస్వామికాలు పూర్తిచేస్తున్నాయి. కార్మికవర్గ నియంతృత్వ విధులను భవిష్యత్తులో విజయవంతంగా నిర్వహించగలవని నొక్కి వక్కాణించడం అత్యంత సందర్భోచితం.

జనతా ప్రజాస్వామిక దేశాల అభివృద్ధికి అవసరమైన ప్రధాన పరిస్థితులను భూస్వామ్య వ్యతిరేక, సామ్రాజ్యవాద వ్యతిరేక వ్యవసాయక విప్లవదశ, సాధారణ జాతీయ మరియు ప్రజాస్వామ్య కర్తవ్యాల నిర్వహణ పూర్తయిన తరువాత సోషలిస్టు దశల అంశాన్ని గురించి L.A. సికిర్యన్స్కయా ప్రస్తావించారు. భూస్వామ్య వ్యతిరేక, సామ్రాజ్యవాద వ్యతిరేక విప్లవ కర్తవ్యాలను నెరవేర్చడం తూర్పు యూరపు దేశాలలో సాపేక్షంగా స్వల్పకాలంలో పూర్తికాగా అక్కడ చెయ్యవలసింది చాలా ఉన్నందున తూర్పు దేశాలలో ఎక్కువ సమయం తీసుకుంటుందని గుర్తించిన A.A. మార్టినోవ్ జనతా ప్రజాస్వామ్యాల అభివృద్ధి దశలను గురించి కూడా స్పష్టం చేశారు. తూర్పు దేశాల జనతా ప్రజాస్వామికాల విశిష్టతలకు సంబంధించినంతవరకు, ఈ విశిష్టతలు ప్రాధమికంగా, బూర్జువా ప్రజాస్వామిక విప్లవం ముందుంచిన, సామ్రాజ్యవాద వ్యతిరేక, భూస్వామ్య వ్యతిరేక కర్తవ్యాలను నిర్వహించడంలో ఉన్నాయని మరియూ తూర్పు దేశాల లోని జనతా ప్రజాస్వామిక పాలన యొక్క సారం కార్మికవర్గ, రైతాంగ విప్లవ-ప్రజాతంత్ర నియంతృత్వం యొక్క ప్రత్యేక రూపం అనీ వక్తలలో ఎక్కువమంది గుర్తించారు.

చైనా ఉదాహరణ ఆధారంగా వర్తమాన పరిస్థితులలో తూర్పు దేశాలలోని నియంతృత్వానికీ 1905-1907లలోని బూర్జువా ప్రజాస్వామిక విప్లవ కాలంలో బోల్షివిక్కులు ఇచ్చిన అర్ధానికీ వ్యత్యాసాన్ని కామ్రేడ్ సికిర్యాన్స్కయా ఎత్తి చాపాడు. J.V. స్టాలిన్ తన వ్యాసం ' కార్మిక, కర్షక (రైతాంగ) ప్రభుత్వానికి సంబంధించిన ప్రశ్నలో [J.V. స్టాలిన్, రచనలు, సంపుటి.9, పేజీ182] కార్మిక వర్గం మరియు రైతాంగ విప్లవ-ప్రజాతంత్ర నియంతృత్వం అని చెప్పినదానికి నిర్వచనం ఇస్తూ, భవిష్యత్తులో జనతా ప్రజాస్వామిక విప్లవం విజయవంతమయ్యే ఇతర వలస, అర్ధ వలస దేశాలలో కూడా ఉన్న సాధారణ లక్షణాలు అని భావించిన చైనా లోని కార్మిక వర్గం మరియు రైతాంగ విప్లవ-ప్రజాతంత్ర నియంతృత్వం యొక్క విశిష్టతలను కామ్రేడ్ సికిర్యాన్స్కయా సవివరంగా వివరిస్తాడు. తూర్పు దేశాలలోని కార్మిక వర్గం మరియు రైతాంగ విప్లవ-ప్రజాతంత్ర నియంతృత్వం సామ్రాజ్యవాద వ్యతిరేక లక్షణాన్ని కలిగి ఉంటుంది; కమ్యూనిస్టు పార్టీ దీనికి నాయకత్వం వహిస్తుంది, దాని రాజ్య స్వభావం జనతా ప్రజాతంత్రం; జాతీయ బూర్జువా వర్గం లోని కొన్ని సెక్షన్లతో పాటు రైతాంగంతో అధికారాన్ని కార్మికవర్గం పంచుకుంటుంది. చైనా లోని జనతా ప్రజాతంత్రంలో కమ్యూనిస్టు పార్టీ నాయకత్వ స్థానంలో ఉన్నదనే వాస్తవం భవిష్యత్ కార్మికవర్గ నియంతృత్వాన్ని పిండస్త రూపంలో కలిగి ఉన్నదనే దానికి సూచన, అంటే రైతాంగానికి కార్మికవర్గ నాయకత్వం వహించే రాజ్య రూపం. కానీ ఇది చైనా లోని కార్మికవర్గ మరియు రైతాంగ విప్లవ -ప్రజాతంత్ర నియంతృత్వం యొక్క చాలా ముఖ్యమైన లక్షణం. పెద్ద ఎత్తున పెట్టుబడిదారీ-యేతర అంటే సోషలిస్టు మార్గంలో అభివృద్ధి పిండస్త రూపంలో ఉన్నదనే వాస్తవం చైనా జనతా ప్రజాతంత్రం యొక్క సందర్భోచిత లక్షణం.

వారి కార్యక్రమ పత్రాలలో వ్యక్తీకరించినట్లు, రాజకీయ కోణంలోనే కాక ఆర్థికంగా కూడా చైనా ఇప్పటికే ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థ నుండి తప్పుకున్నది మరియూ రాజకీయంగా బలహీనంగా ఉండి కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన్ని గుర్తించవలసివచ్చిన పెట్టుబడిదారీ శక్తులపై ఆధిపత్యం వహిస్తున్న ప్రముఖ శక్తిగా కార్మికవర్గం ఉన్నదనే అంశాన్ని కూడా కామ్రేడ్ ఖెఇఫెట్స్ ఉదహరించాడు (ఉదాహరణకు, డెమోక్రటిక్ లీగు)

G.V. ఆస్టఫ్యేవ్ చైనాలో ఇప్పుడు ఉనికిలో ఉన్న పెట్టుబడిదారులతో కలిసి ఏర్పడిన విశిష్ట

కూటమివైపు దృష్టిని మళ్ళిస్తున్నాడు. వర్తమాన పరిస్థితుల్లో జాతీయ బూర్జువా వర్గంతో ఏర్పడిన కూటమి కొన్ని ప్రత్యేక లక్షణాలను కలిగి ఉన్నదని అతను గుర్తించాడు:

1. కార్మికవర్గానికీ, దాని పార్టీ రాజకీయ నాయకత్వానికీ జాతీయ బూర్జువా వర్గం లొంగి ఉండడం.

2. ప్రజల ప్రయోజనాల కోసం మరియూ జనతా ప్రజాస్వామిక ఆర్థిక వ్యవస్థ ప్రయోజనాల కోసం పెట్టుబడిదారీ వర్గ ఆర్థిక కార్యకలాపాలపై ప్రభుత్వ నియంత్రణ.

3. పెట్టుబడిదారీ వర్గ ప్రభావం నుండి విస్తృత ప్రజానీకాన్ని విముక్తం చెయ్యడానికి చైనా కమ్యూనిస్టు పార్టీ జరుపుతున్న విస్తృత పోరాటం.

ఐక్యసంఘటనలో కార్మికవర్గ నాయకత్వ పాత్ర యొక్క విశిష్ట వ్యక్తీకరణ, మరియూ చైనాలో జనతా ప్రజాతంత్రం యొక్క తాత్కాలిక లక్షణాలతో ఈ నిర్దిష్ట లక్షణాలు కూడి ఉన్నాయి.

# 2. గతంలో కానీ లేదా ఇప్పుడు కానీ వాటిని స్థాపించినప్పుడు కార్మిక వర్గం లేని దేశాలలోని (ప్రత్యేకించి మంగోలియాలో) జనతా ప్రజాస్వామిక వ్యవస్థల నిర్దిష్ట లక్షణాలు.

వివిధ తూర్పు దేశాలలోని సామాజిక, ఆర్థిక అసమాన అభివృద్ధి కారణంగా వాటిలోని జనతా ప్రజా తంత్రాలకు సాధారణ నిర్వచనాల సూత్రీకరణల సాధ్యతపై బాచిలర్ ఆఫ్ సైన్స్ I.Ya. లాట్కిన్ (I.Ya.Zlatkin) ప్రధాన వక్త ప్రకటించిన అభిప్రాయంతో విభేదించాడు.

తూర్పుదేశాలు అన్నిటికీ వర్తించే విధంగా జనతా ప్రజాతంత్ర పాలనల యొక్క పాత్ర యొక్క సాధారణ నిర్వచనాలను రూపొందించడం ద్వారా ప్రధాన వక్త తప్పు చేశాడని I.Ya. లాట్కిన్ అభిప్రాయపడ్డాడు. ప్రత్యేకించి, తూర్పు దేశాలలోని జనతా ప్రజాతంత్రాలు కార్మికవర్గ మరియు రైతాంగ నియంతృత్వాల నిర్దిష్ట రూపాలని ప్రధాన వక్త చేసిన ప్రకటనను ముఖ్యంగా అతను అంగీకరించలేదు. చైనా, బహుశా కొరియా, వియత్నాం మరి ఇతర దేశాల లోని జనతా ప్రజాతంత్రాలు కార్మికవర్గ మరియు రైతాంగ ప్రజాతంత్ర నియంతృత్వ రూపాలని I.Ya. లాట్కిన్ నొక్కి చెప్పాడు/ వక్కాణించాడు. ఎక్కడైతే కార్మిక వర్గం లేదో అటువంటి మంగోలియా మరి ఇతర దేశాలలోని జనతా ప్రజాతంత్రాలు శ్రమజీవుల నియంతృత్వాలు, సోవియట్ యూనియన్ ఉనికి కారణంగా ఈ దేశాలలో రైతాంగ నియంతృత్వం అర్థరహితమైనది.

తూర్పు దేశాలలో, వాటిలో కార్మికవర్గం ఉన్నదా లేదా అనే దాని ఆధారంగా వివిధ రకాల జనతా ప్రజాతంత్రాలను నిర్వచించే అవకాశాన్ని A.M. డైకోవ్ సూచించారు. అతని ప్రకారం జనతా ప్రజాతంత్ర విప్లవం యొక్క లక్షణాన్ని, మరియు రాజకీయ అధికార స్వరూపాన్ని ఆర్థికాభివృద్ధి స్థాయి నిర్ణయిస్తుంది. కార్మిక వర్గం లేని దేశాలలో ప్రజాదరణ పొందిన సోవియట్లను ఏర్పాటు చేయడం సాధ్యమౌతుంది. ఈ దేశాలలో సోషలిజం వైపు పురోగమనం కార్మికవర్గం విజయం సాధించిన దేశాల సహకారంతోనే సాధ్యమౌతుంది.

కామ్రేడ్లు నాసెంకో మరియు స్టాడ్నిచాంకోలు కామ్రేడ్ లాట్కినా అభిప్రాయంతో ఏకీభవించాడు. దీనికి G.V. ఆస్టఫ్యేవ్ అభ్యంతరం తెలిపి, భూస్వామ్య విధానానికీ, భూస్వామ్య విధాన అవశేషాలకీ వ్యతిరేకంగా జరిగే పోరాటంలో పెటీ బూర్జువాలూ, రైతాంగమూ స్వతంత్ర రాజకీయ శక్తిగా ఎదగలేరని ఎత్తి చూపాడు. కార్మిక వర్గం ఎంత పెద్దది అనేదానితో సంబంధం లేకుండా, జనతా ప్రజాతంత్రానికై జరిగే పోరాటంలో రైతాంగం కార్మికవర్గ నాయకత్వంలో మాత్రమే రాజకీయ శక్తిగా ఎదగగలదు. కార్మికవర్గ సిద్ధాంతం గల పార్టీ నాయకత్వం లోని జనతా ప్రజాతంత్ర పాలన, జనాభాలో అత్యధికులు రైతులే అయినప్పటికీ కార్మిక వర్గ మరియు రైతాంగ అంటే కార్మికవర్గ నాయకత్వంలో రైతాంగం యొక్క ప్రజాతంత్ర నియంతృత్వం తప్ప మరేమీ కాదు.

మంగోలియా ప్రజా రిపబ్లిక్కు(PRM) అభివృద్ధియొక్క ప్రస్తుత దశ విషయంలో రెండు దృక్పథాలు ఉన్నాయి.

కామ్రేడ్ లాట్కిన్(Zlatkin) ఈ దిగువ విధంగా ప్రకటించి ప్రధాన వక్తతో వివాదానికి దిగాడు:

'సోషలిష్టు నిరామానానికి పరివర్తనకు అవసరమైన సామాజిక-ఆర్థిక మరియు సాంస్కృతిక ముందస్తు షరతులను పూర్తి చేసే దశకు మంగోలియా ప్రజా రిపబ్లిక్కు (PRM) ఇప్పటికే చేరుకున్నది. ప్రజా విప్లవం యొక్క భూస్వామ్య వ్యతిరేక కార్యక్రమం ముగిసినప్పుడే ఈ దశ ఖరారు అయ్యింది. దాదాపు 1940 నుండే సోషలిజం వైపు పెట్టు బడిదారీ యేతర పంధాలో అభివృద్ధి చెందడం మంగోలియా ప్రారంభించింది. మంగోలియా ప్రజా రిపబ్లిక్కు (PRM) రాజ్యాంగం యొక్క మొదటి మరియు నాల్గవ ముసాయిదాలలో (చిత్తు ప్రతులలో) ఇది కనపడుతుంది, మరియూ ఆర్థిక వ్యవస్థ యొక్క ప్రస్తుత స్థితిలో సోషలిస్టు రంగం ఆధిపత్యం చెలాయిస్తున్నది(గణాంకాలు ఇచ్చారు). దాని వ్యవసాయానికి సంబంధించిన అంశంలో అది సోషలిస్టు క్రమానికి దగ్గరగా చేరుకున్నది.' I.Ya. లాట్కిన్ దృక్పధంతో L.A. సికిర్యాన్స్కయా ఏకీభవిస్తూ ఈ విధంగా ప్రకటించాడు: ' దాని అభివృద్ధిలో ప్రత్యేకతలు ఉన్నప్పటికీ జనతా ప్రజాతంత్రం యొక్క రెండవ దశ, సోషలిజం నిర్మాణ దశకు మంగోలియా చేరుకున్నది. మంగోలియా ప్రజా రిపబ్లిక్కు (PRM) విస్తరించిన సోషలిస్టు నిర్మాణం వైపు పురోగమిస్తున్నది, అందుచేత దాని జనతా ప్రజాతంత్ర వ్యవస్థ, చైనా, కొరియా, మరియు వియత్నాంలలో ఉన్నదీ ఒకటేనని పూర్తిగా నిర్ధారించలేము అని A.N. ఖెఇఫెట్స్ కూడా ప్రకటించాడు. కామ్రేడ్ ఖెఇఫెట్స్ అభిప్రాయం ప్రకారం మంగోలియా ప్రజా రిపబ్లిక్కు (PRM) లో ఉన్న జనతా ప్రజాతంత్రం యొక్క లక్షణం సాధారణంగా మధ్య మరియూ ఆగ్నేయ యూరపులో ఉన్న లక్షణమే.

P.P. స్టార్టిసినా వేరే అభిప్రాయంతో ఉంది. మంగోలియా ప్రజా రిపబ్లిక్కు (PRM) ఇప్పటికీ ప్రధానంగా వెనుకబడిన పశుపోషణ ఆధారితమైన చిన్న రైతు ఉత్పత్తులపై ఆధారపడినది, ఆర్థిక వ్యవస్థలో భూస్వామ్య విధాన అవశేషాల నిర్మూలన,మరియూ ప్రజల చైతన్యం పెంచే కర్తవ్యం ఇంకా నెరవేరలేదు. దీనిని రుజువు చెయ్యడానికి, మంగోలియా ప్రజా రిపబ్లిక్కు (PRM) ప్రభుత్వం నుండి పెద్ద మొత్తంలో వాస్తవిక విషయాలను పత్రాలను కామ్రేడ్ స్టార్టిసినా సమర్పించింది. ఇంకా, మంగోలియా ప్రజా రిపబ్లిక్కులో (PRMలో) 1940లలో ఒక సమయంలో భూస్వామ్య వ్యతిరేక పెట్టుబడిదారీ విప్లవం నెరవేరిందనీ మరియు అప్పుడు మంగోలియా సోషలిస్టు నిర్మాణ పధం లోకి వచ్చిందనే కామ్రేడ్ లాట్కిన్ (Zlatkin) యొక్క సూత్రీకరణను, ఆర్థిక వ్యవస్థలో, జీవన సరళిలో, సిద్ధాంత విషయాలలో ఇప్పటికీ కొనసాగుతున్న అనేక భూస్వామ్య వ్యవస్థ అవశేషాలను మరియూ కొన్ని సందర్భాలలో ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడిదారీ మూలాల ఉనికి ఇంకా కొనసాగుతున్న అంశాలను ఎత్తిచూపి ఆమె తిరస్కరించింది.

# 3. జనతా ప్రజాతంత్ర పాలనకు నిర్మాణ వ్యవధి

తూర్పు దేశాలలోని జనతా ప్రజాతంత్ర పాలన నిర్మాణ వ్యవధి విషయంలో వక్తలు గణనీయమైన వ్యత్యాసాలు చూపించారు. ఒక వైపున కామ్రేడ్లు మార్టినోవ్, ఖెఇఫెట్స్ మరియూ సికిర్యాన్సకయా తమ ప్రతిపాదనలో/ సమర్పణలో రెండవ ప్రపంచ యుద్ధం తరువాత మొట్ట మొదటిమారుగా జనతా ప్రజాతంత్ర రూపాలు తూర్పుదేశాలలో ఆవిర్భవించాయనీ, వాటికన్నా ముందే ఆవిర్భవించిన మంగోలియా ప్రజా రిపబ్లిక్కును (PRMను) ఇతర జనతా ప్రజాతంత్ర తూర్పు దేశాలనూ ఒకే విధంగా చూడరాదని ఎత్తి చూపారు. మరొక వైపు కామ్రేడ్లు లాట్కిన్, నికిఫోరోవ్, ఎరెంబర్గ్ జనతా ప్రజా తంత్రానికై పోరాటం, మరియూ జనతా ప్రజాతంత్ర వ్యవస్థ రూపం కనపడడం/వెలువడడం కూడా ఇంకా మునుపటి కాలానికి చెందినవని నొక్కి వక్కాణించారు. చైనాలో జనతా ప్రజాతంత్ర నిర్మాణ వ్యవధిని గురించి, మనం ఇప్పుడు వాటిని అర్థం చేసుకున్న రూపంలో జనతా ప్రజాతంత్ర రాజకీయ రూపాలు రెండవ ప్రపంచ యుద్ధం అనంతరమే ఆవిర్భవించినప్పటికీ, V.I. నికిఫోరోవ్ 1917-1919ల చైనా విప్లవం జనతా ప్రజాతంత్ర రక్షణకు నిలిచిందనే అభిప్రాయాన్ని సమర్థించాడు. ఈ సందర్భంలో కామ్రేడ్ నికిఫోరావ్ కార్మికవర్గ మరియు రైతాంగ ప్రజాస్వామిక నియంతృత్వం యొక్క రూపాలుగా చైనా సోవియట్ల లక్షణాల విశ్లేషణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాడు.

ఈ దృక్కోణాన్ని, విప్లవ ప్రజాస్వామిక నియంతృత్వాన్ని రెండవ ప్రపంచ యుద్ధానికి ముందు చైనాలో కనిపించిన ప్రజా నియంతృత్వం అనే అర్థంలోనూ, సోవియట్ కాలం అని పిలుస్తున్న దానిలో జ్హుఇస్తిన్ (సన్ ఎట్ సేన్ ) స్థాపించిన అధికార స్వరూపానికీ ఇప్పుడు ప్రజా చైనా రిపబ్లిక్కులో ఉన్న

వ్యవస్థ లక్షణానికి వ్యత్యాసం లేదనీ భావించిన G.B. ఎరిన్బర్గ్ పంచుకున్నాడు.

1921లో మొదటి జనతా ప్రజాతంత్రం ఆవిర్భవించిందని కామ్రేడ్ లాత్కిన్ (Zlatkin) భావించాడు. అతని అభిప్రాయంలో ప్రపంచంలో మొదటి జనతా ప్రజాతంత్రను, బుఖారా ప్రజా తంత్ర రిపబ్లిక్కులో స్థాపించడం జరిగింది. ఇంకా మంగోలియాలోని బూర్జువా ప్రజాతంత్ర రిపబ్లిక్కు లాగా ప్రత్యేక తరహా వర్గం ఆవిర్భవించింది. చైనా మరియూ స్పెయిన్ ల కమ్యూనిస్టు పార్టీలు అటువంటి రిపబ్లిక్కును ఏర్పరచడానికి కృషి చేసాయి. ( మంగోలియా ప్యూపిల్స్ రివల్యూషనరీ పార్టీ యొక్క అసాధారణ ప్లీనం ఆదేశాలనూ, 1938లో చైనా కమ్యూనిస్టు పార్టీ కేంద్రకమిటీ VIవ ప్లీనం యొక్క ఆదేశాలనూ చూడండి)

# 4. చైనీయుల విప్లవానుభవం యొక్క ప్రాముఖ్యత మరియూ ఈ అనుభవాన్ని ఇతర తూర్పు దేశాల విప్లవోద్యమాలలో ఉపయోగించే మార్గాలు

ఇతర దేశాలకు చైనా విప్లవం యొక్క గొప్ప ప్రాముఖ్యతను గురించీ, మరియూ (ఇండియా) భారతదేశం పైనా, ఇతర ఆగ్నేయ ఆసియా దేశాలపైనా ఈ విప్లవానుభవం యొక్క ప్రత్యేక ప్రభావం గురించీ వక్తలలో ఎక్కువ మంది నొక్కి వక్కాణించారు.

చైనా లోని జనతా ప్రజాస్వామ్యం ప్రాతిపదికనా మరియూ దాని ఫలితంగానూ భారత కమ్యూనిస్టు పార్టీ ఒక రాజకీయ వేదికనూ, కార్యక్రమాన్నీ భారతీయ ప్రజలకు ఇవ్వగలిగింది. స్వాతంత్రం మరియు ఆర్థికాభివృద్ధికి ఒకే ఒక మార్గం, జనతా ప్రజాస్వామ్య మార్గం ఉన్నదనే దానికి అది సాక్ష్యంగా నిలుస్తుంది అని G.N. వొఇటిన్స్కి ఎత్తి చూపాడు.

ఆగ్నేయ ఆసియా దేశాలపై చైనా విప్లవం యొక్క గొప్ప ప్రగతిశీల ప్రభావాన్ని G.I. లివిన్సన్ ఎత్తి చూపాడు. చైనాకు సంబంధించి ఈ దేశాల భౌగోళిక స్థానం, వాటి లౌకిక సాంస్కృతిక సంబంధాలు, ఈ దేశాలలో పెద్ద సంఖ్యలో చైనా ప్రజలు నివాసం ఉండడం దీనికి ప్రధాన కారణం. (మలయా జనాభాలో 45%, తైలాండ్ జనాభాలో 20% చేరుకున్న). ఈ దేశాలలోని చైనా ప్రజలు చైనాతో బలమైన రాజకీయ సంబంధాలు కలిగి ఉండి, వారి ఆతిధ్య దేశాల రాజకీయాలలో క్రియాశీల పాత్ర పోషిస్తున్నారు. ఈ పరిస్థితులు ఆ దేశాలలోని కమ్యూనిస్టు పార్టీలు చైనా విప్లవ అనుభవాన్ని అధ్యయనం చెయ్యడానికి ప్రోత్సహిస్తున్నాయి.

సామ్రాజ్యవాద వ్యతిరేక, భూస్వామ్య వ్యతిరేక విప్లవ శక్తుల ఐక్యతకు, అన్ని జాతుల ఐక్య సంఘటన సృష్టికి, ఆ సంఘటనలో కార్మికవర్గం ఎలా ఆధిపత్యాన్ని సాధించింది అన్న దానికి ఉదాహరణగా,మరియూ చివరగా విప్లవ సైన్యం ఏర్పాటుకు ఒక ఉదాహరణగా చైనా విప్లవానికి గొప్ప ప్రాముఖ్యత ఉన్నదని కామ్రేడ్ లెవిన్సన్ అభిప్రాయం. ఫిలిప్పైన్స్, మలేషియా, బర్మా మరియూ రిపబ్లిక్కుగా ప్రకటించక ముందు వియత్నాంలో ఉన్న విప్లవసేనలు, విప్లవ సేన యొక్క నిర్దిష్ట పాత్రకు ఉదాహరణగా ఉన్నాయి.

ప్రధాన వక్తకన్నా భిన్నంగా V.N. నికిఫోరావ్ ఆలోచిస్తున్నాడు. విప్లవ యుద్ధాన్ని అభివృద్ధి చేసిన విప్లవ సైన్యాన్ని ఏర్పాటు చెయ్యడంలో చైనా ప్రజల అనుభవం తూర్పు దేశాలకు గొప్ప ప్రాముఖ్యత కలిగి ఉన్నదని అతను పరిగణించాడు. విప్లవ సైన్యం, విప్లవ యుద్ధం, సామ్రాజ్యవాదం, భూస్వామ్య వ్యవస్థ సంబంధాల ఆధిపత్యం మొదటిది విప్లవ యుద్ధ రూపం తీసుకోవడానికి కావలసిన విప్లవాత్మక అభివృద్ధి కావలసిన పరిస్థితులనూ, రెండవది దాని అభివృద్ధిలోని అసమానత్వం, దాని నిడివి మరియు కొన్ని ప్రాంతాలలో యుద్ధంలో విజయం సాధించడం మిగిలిన వాటిలో ఆ తరువాత విజయం సాధించడం అనివార్యం చేసిన ఫలితమని అతను చైనా యొక్క ప్రత్యేక ఉదాహరణలో చూపాడు. ఇతర తూర్పు దేశాలలో ఉదాహరణకు భారత దేశంలో ఇవే పరిస్థితులు ఉన్నాయని V.N. నికిఫెరావ్ సూచించాడు. అందుచేత తూర్పు దేశాలలోని ప్రజలు తమ స్వంత విప్లవ సైన్యాలను ఏర్పాటు చేసుకొని విప్లవ యుద్ధాలు చెయ్యాలని ఎవరైనా నిర్ధారణకు రావాలి. బర్మా, వియత్నాం, కొరియా, మలేషియా, ఫిలిప్పైన్స్ లలోని విప్లవాత్మక అభివృద్ధి వీటన్నిటిలోని సహజ లక్షణం అనేదానికి ఉదాహరణ. భారతదేశ వ్యవహారాలలో నిపుణులైన కామ్రేడ్లు బలభూషెవిచ్, నాసెన్కోలు విప్లవ సైన్యం

విషయంలో వేరే అభిప్రాయం కలిగి ఉన్నారు. తూర్పు దేశాల వివిధ కమ్యూనిస్టు పార్టీలకు గల చైనా అనుభవం యొక్క విపరీతమైన ప్రాముఖ్యతను నొక్కి చెప్పిన కామ్రేడ్ బలభూషెవిచ్, చైనా విప్లవాన్నీ, దాని అభివృద్ధి రూపాలనీ తప్పనిసరిగా అమలు జరప వలసిన సూచనగా ఇతర ఆసియా దేశాలలోని జనతా ప్రజాస్వామిక విప్లవాలకు సూచించడం ప్రమాదకరం అనే ప్రధాన వక్త అభిప్రాయంతో ఏకీభవించాడు. ధృఢమైన ఉదాహరణగా భారత దేశంలో చైనా అనుభవాన్ని లోతుగా అర్ధం చేసుకోకుండా, భారత దేశ ప్రత్యేక లక్షణాలను గమనంలోకి తీసుకోకుండా అనుసరించడంలో ఉన్న తప్పును అతను ఎత్తిచూపాడు.

భారత దేశంలో యాంత్రికంగా చైనా అనుభవాన్ని అమలు జరపడం లోని తప్పును కామ్రేడ్ నాసెంకో ఎత్తి చూపాడు. కామ్రేడ్లు ధైకోవ్, బలబూషెవిచ్, మరియూ లేవిన్సన్ లు, భారత కమ్యూనిస్ట్ పార్టీ మరియూ ఆగ్నేయ ఆసియా దేశాల పత్రాలూ, కార్యక్రమమూ ఆధారంగానూ, మరియూ ఆ దేశాలలోని విప్లవోద్యమ నిర్దిష్ట వాస్తవపరిస్థితుల ఆధారంగానూ సమర్పించిన ప్రతిపాదనలలో ఈ దేశాల కమ్యూనిస్టు పార్టీలూ, ప్రజలూ జనతా ప్రజాతంత్రానికీ, సామ్రాజ్యవాద వ్యతిరేక, భూస్వామ్య వ్యవస్థ వ్యతిరేక ఐక్యసంఘటన ఏర్పాటుకూ చేస్తున్న పోరాటాలపై ప్రత్యేక దృష్టి సారించారు.

తూర్పు దేశాలలోని జాతీయ-వలసదేశాల విప్లవాల ప్రత్యేక లక్షణాలను గురించిన లెనినిస్టు-స్టాలినిస్టు బోధనలన్నిటినీ సరిగ్గా అవగాహనా చేసుకొని ఆచరించడం ఆధారంగా ఆయా దేశాల లోని ప్రత్యేక లక్షణాలను, మహత్తర అక్టోబరు సోషలిస్టు విప్లవ అనుభవాలను, చైనా విప్లవ అనుభవాలను లెక్కలోకి తీసుకొని, ఈ నాటి పోరాటం నిర్వహిస్తున్నారని అన్ని ప్రతిపాదనలూ ఎత్తి చూపాయి. ప్రత్యేకించి దీనిని జనతా ప్రజాతంత్రానికి నిజమైన కార్యక్రమం మరియూ భారత దేశ నిర్దిష్ట పరిస్థితులకు అనువుగా విశాల ప్రజా బాహుళ్య సంఘటన ఏర్పాటుకు తోడ్పడుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమంలో చూపారు.

# 5. పెట్టుబడిదారీ యేతర పంథా మరియూ భారత, చైనా దేశాలలో దాని అమలు

చర్చల సందర్భంలో పెట్టుబడిదారీ యేతర అభివృద్ధి పంథా అనే భావనను భారత, చైనాలలో అమలు చేసే అవకాశాన్ని గురించిన ప్రశ్న ఉద్భవించింది.

పెట్టుబడిదారీ పూర్వ ఆర్థిక రూపాల నుండి సోషలిజం వైపుకు పరివర్తనకు పెట్టుబడిదారీ యేతర అభివృద్ధి పంథా దారితీస్తుందని A.I.స్టాడిచెంకో భావించాడు, వాటిలో ఇప్పటికే పెట్టుబడిదారీ విధానం ఉనికిలో ఉంది మరియూ ఉంటుంది గావున భారత, చైనా వంటి దేశాలలో పెట్టుబడిదారీ యేతర అభివృద్ధి పంథాలో జనతా ప్రజాతంత్ర అభివృద్ధి అనే పదాన్ని వాడడం సరైనదేనా అనే ప్రశ్నను లేవనెత్తాడు. ఈ ప్రశ్నను ఎలా పరిష్కరించాలి అనే విషయంలో బ్రాగిన్స్కి మరియు ఖైఇఫెట్స్ లు విభేదించారు.

పెట్టుబడిదారీ యేతర అభివృద్ధి పంథా అనే మార్క్సిస్టు భావనను I.C. బ్రాగిన్స్కి విశ్లేషించాడు, ఈ అంశంపై లెనిన్ మరియు స్టాలిన్ ల ప్రధాన / మూల సిద్ధాంతాన్ని వివరించాడు. పెట్టుబడిదారీ అభివృద్ధి దశను నివారించదానికి మార్గమైన పెట్టుబడిదారీ యేతర అభివృద్ధి పంథా అనే ప్రశ్ననూ, ఏదో ఒక మార్గంలో పెట్టుబడిదారీ ఉత్పత్తి రూపాలను, ప్రధానంగా (స్టేట్ కేపిటల్) ప్రభుత్వ పెట్టుబడి రూపంలో కొనసాగించే ప్రశ్ననూ రెంటినీ కామ్రేడ్ స్టాడిచెంకో కలిపివేశాడని ఆటను నిరూపించాడు. ప్రజాతంత్ర తూర్పు దేశాలలో ఉన్న వ్యవస్థలో, పెట్టుబడిదారీ విధాన ఉనికిని అనుమతిస్తుంది, కానీ పెట్టుబడిదారీ పంథాలో అభివృద్ధికి దీనికీ ఏ సంబంధమూ లేదు. ప్రజాతంత్ర దేశాలు అనుసరించిన మార్గం పెట్టుబడిదారీ యేతర అభివృద్ధి మార్గం, అది సోషలిజం వైపు ఆర్థికాభివృద్ధి మార్గం, పెట్టుబడిదారీ విధానం యొక్క ఉనికిని ఒక ఆర్థిక నిర్మాణంగా అనుమతించే ఒక ప్రత్యేక మార్గం.

పెట్టుబడిదారీ యేతర అభివృద్ధి రూపాన్ని అన్ని తూర్పు దేశాలకూ వర్తింపచెయ్యలేమనే కామ్రేడ్ స్టాడిచెంకో భావనను కామ్రేడ్ ఖైఇఫెట్స్ కూడా అంగీకరించలేదు. పెట్టుబడిదారీ యేతర అభివృద్ధి పంథా అంటే దానిని ఆమోదించిన దేశానికి పెట్టుబడిదారీ విధానం అస్సలు తెలియదని అర్ధం కాదనీ, అతని అభిప్రాయం. పెట్టుబడిదారీ విధానం ఆధిపత్యం వహించదని మాత్రమే దీని అర్ధం. రెండు దేశాలలోనూ పెట్టుబడిదారీ అభివృద్ధిని నిరోధించడం హాస్యాస్పదమే అయినప్పటికీ, ప్రస్తుతం చైనాలో ఈ విధంగా

ఉంది; ఈ మార్గం భారత దేశంలో కూడా సాధ్యమే. పెట్టుబడుదారీ ఉత్పత్తి రూపాలు ఉనికిలో ఉన్నంత మాత్రాన ఆదేశం పెట్టుబడిదారీ యేతర అభివృద్ధి మార్గాన్ని అనుసరించకూడదని అర్థం కాదు.

# 6. జనతా ప్రజాస్వామిక విప్లవాన్ని సోషలిస్టు విప్లవంగా మార్చే ప్రశ్న

సైద్ధాంతిక కోణం నుండి చూస్తే, చైనా విప్లవ విజయం ద్వారా నిర్ణయించబడిన ప్రస్తుత పరిస్థితులలోని ఈ పరిణామం కొంచెం ఎక్కువ, తక్కువగా స్పష్టంగానే ఉంది అని G.B.ఎరెన్ బర్గ్ గుర్తించాడు. పెట్టుబడిదారీ వ్యవస్థ యొక్క సాధారణ సంక్షోభం తీవ్రతరమవ్వడం, USSR లో కమ్యూనిజం నిర్మాణం, యూరపులోని జనతా ప్రజాతంత్ర దేశాలలో సోషలిజం నిర్మాణం, కార్మిక వర్గ ఆధిపత్యం మరియు చైనా లోని జనతా ప్రజాస్వామిక విప్లవంలో కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం, ఈ పరిణామానికి ముందస్తు షరతులు. చైనాలో పెట్టుబడిదారీ అభివృద్ధికి సంబంధించిన దృక్పధాలకు కాలం చెల్లిందని ఇవన్నీ నిర్ణయిస్తున్నాయి. సోషలిష్టు దేశాల సహకారంతో, అన్నిటికన్నా ముందు సోవియట్ యూనియన్ సహకారంతో చైనా సోషలిస్టు మార్గాన్ని అనుసరిస్తుంది.

ఈ సమస్యకు సంబంధించి కామ్రేడ్ ఎరెన్ బర్గ్ చైనాకు సంబంధించి సోషలిజం నిర్మాణానికి పరివర్తనా కాలంలో మధ్య తరగతి రైతాంగ పాత్ర ఏమిటి మరియూ ఈ పరివర్తన ఏ విధంగా జరుగుతుంది, శాంతియుతంగానా లేక కార్మికవర్గ సాయుధ పోరాటం ద్వారానా అనే ప్రశ్నను మనముందుంచాడు. మొదటి ప్రశ్నకు సంబంధించి, మొదటి దశలో ఇప్పటికే కార్మికవర్గ మరియూ కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన్ని ఆమోదించి, వారి నుండి భూమిని పొందిన మధ్య తరగతి రైతాంగానికీ కార్మిక వర్గానికీ మధ్య పొత్తును ఊహించడానికి తగినంత పునాది ఉందని, అది భవిష్యత్తులో మరింత బలోపేతం అవుతుందని కామ్రేడ్ ఎరెన్ బర్గ్ భావించాడు. చైనాలో భవిష్యత్ సోషలిస్టు విప్లవం జరగడానికి తోడ్పడుతున్న ప్రత్యేక పరిస్థితులలో మధ్యతరగని రైతాంగాన్నితటస్థం చెయ్యవలసిన అవసరం ఉండదని మనకు నమ్మకాన్ని కలిగించే పునాదిని ఇస్తున్నాయి.

చైనా విప్లవాభి వృద్ధికి అనుసరించవలసిన మార్గాలకు సంబంధించి సామ్రాజ్యవాద వ్యతిరేక, భూస్వామ్య వ్యతిరేక పోరాట మొదటి దశలో అధికారాన్ని కలిగి ఉన్న కార్మికవర్గం రెండవ దశను, విప్లవం యొక్క సోషలిష్టు నిర్మాణ దశను చేపట్టే టప్పుడు అధికారాన్ని చేజిక్కించుకో వలసిన అవసరం, రెండవ కొత్త విప్లవాన్ని తీసుకురావలసిన అవసరం ఉండదని కామ్రేడ్ ఎరెన్ బర్గ్ గుర్తించాడు. చైనాలో ఉన్న పరిస్థితుల్లో సోషలిజానికి పరివర్తన ఒక్కొక్క అడుగూ వేస్తూ జరిగే సుదీర్ఘమైన ప్రక్రియ అనేక మధ్యంతర అడుగుల పరంపరతో, సోషలిస్టు విప్లవానికి దారి తీస్తుంది. ఈ పరివర్తనకు ఇప్పుడున్న ప్రభుత్వాన్ని కూలదోయ వలసిన అవసరం లేకపోవడమే కాక దానికి భిన్నంగా ప్రస్తుత ప్రభుత్వం, ప్రభుత్వ విధానాల, దాని కార్యక్రమం అందుచేత పాలన యొక్క లక్షణాల యొక్క నిశ్చయాత్మక ప్రభావం లోనే జరుగుతుంది. ప్రభుత్వంలో మార్పులకే కాదు, లేదా ఏవైనా రాజకీయ పార్టీలూ, లేదా ఎవరైనా వ్యక్తులు ప్రభుత్వాన్ని వీడివెళ్లిపోతారనే వాస్తవమే కాక (ఇది చాలావరకు జరుగుతుంది), ప్రభుత్వ కార్యక్రమం యొక్క లక్షణంలో; విధానాలలో మార్పు; కార్మిక వర్గం తన సోషలిష్టు సమాజ నిర్మాణ కర్తవ్యాన్ని ఇప్పటికే చేపట్టడం కూడా ఈ పరివర్తన ఫలితంగా ఉంటుంది.

ముగింపులో, ప్రాచ్య దేశాల అధ్యయన కేంద్రం (Institute of Oriental Studies) చైనా విప్లవదశలపై కామ్రేడ్ స్టాలిన్ సూత్రీకరణల వెలుగులో, ఇతర సైద్ధాంతిక అంశాలను కూడా ప్రత్యేకించి వలస దేశాల విప్లవ దశలకు సంబంధించిన అంశాలను చర్చకు పెడుతుందని కామ్రేడ్ ఎరెన్ బర్గ్ తన ఆశా భావాన్ని వ్యక్తం చేశాడు.

ఇతర వక్తలు సోషలిజానికి పరివర్తనకు సంబంధించిన ప్రశ్నలను ప్రస్తావించారు, ప్రత్యేకించి బూర్జువా ప్రజాస్వామిక దశనుండి జనతా ప్రజాస్వామ్యానికి పరివర్తన సజావుగా జరగదనీ, కానీ విప్లవ సమయంలో తాత్కాలిక మిత్రులైన, ఆ మిత్రత్వాన్ని వదిలివేసిన వారితో తీవ్రమైన పోరాటం జరిపిన ఫలితంగానే ఆ పరివర్తన జరుగుతుందని కామ్రేడ్ మార్టినోవ్ గుర్తించాడు.

E.M. జుకోవ్ తన ముగింపు ఉపన్యాసంలో చర్చకు ఉంచిన ప్రధాన సూత్రీకరణను వక్తలలో మెజారిటీ ఆమోదించారనీ, కాని చర్చలలో సూచించినట్లు వాటిలో కొన్ని మరింత ఖచ్చితంగానూ,

నిర్దిష్టంగానూ ఉండాలనీ మరియు అభివృద్ధి చెయ్యాలనీ చెప్పారు.

వీటన్నిటికన్నా తూర్పు మరియు పశ్చిమ జనతా ప్రజాతంత్రాలను పోల్చి చూడడానికి వాటి సాధారణ అభివృద్ధిపై సరైన దృష్టిపెట్టడం చాలా అవసరం.

జనతా ప్రజాతంత్ర దేశాలలో ఉన్న వివిధ సామాజిక-ఆర్ధిక పరిస్థితులను గురించి మాట్లాడేటప్పుడు ఎవరైనా ఈ విషయానికి స్పష్టత ఇవ్వాలి, ఈ దేశాలలోని పారిశ్రామిక అభివృద్ధి స్థాయిని గురించిన మరియు ఐక్య సంఘటనలో దాని ఆధిపత్య పాత్రను పూర్తిగా బహిరంగ ప్రదర్శన చెయ్యడానికి కార్మికవర్గ అభివృద్ధి స్థాయిని గురించిన విశ్లేషణ ను ఇవ్వాలి. పెట్టుబడిదారీ యేతర అభివృద్ధి పంధాను గురించిన చిన్న వివరణను కూడా ప్రతిపాదనలో ఇచ్చి ఉంటే అది సౌకర్యవంతంగా ఉండేది.

పెట్టుబడిదారీ ఇతర అభివృద్ధి పంధా ఆర్ధికంగా వెనుకబడిన తూర్పు దేశాలన్నిటికీ స్వాభావికమైనది. చైనా మరియూ కొరియాలలో పెట్టుబడిదారీ విధానం యొక్క అంశాలు లేవని దీని అర్థం కాదు, అవి ఉనికిలో ఉండడమే కాక ఒకా నొక నిర్దిష్ట వ్యవధిలో మరింత అభివృద్ధి చెందుతాయి కూడా (ఉదాహరణకు చైనాలో). పెట్టుబడి దారీ విధానం ఆర్ధిక నిర్మాణంగా ఉనికిలో ఉన్నప్పటికీ (ఇతరాలలో ఒకటిగా) ఇది ఎప్పటికీ చైనా ను పెట్టుబడిదారీ మార్గంలోకి మార్చలేదు, పెట్టుబడిదారీ నిర్మాణం స్థాపనకు దారితీయదు. జనతా ప్రజాతంత్ర వ్యవస్థయొక్క ఉనికీ మరియూ అభివృద్ధి యొక్క సారం ఇది. తూర్పు దేశాల జనతా ప్రజాతంత్ర వ్యవస్థ పెట్టుబడిదారీ యేతర మరింత సరిగ్గా చెప్పాలంటే సోషలిస్టు అభివృద్ధి మార్గము. మంగోలియాలో ప్రజా పాలన (ప్రజల అధికారం) గురించి మాట్లాడేటప్పుడు మంగోలియా ప్రజా రిపబ్లిక్కులో జాతీయ బూర్జువా వర్గం లేదు అందుచేత చైనా, కొరియా, వియత్నాంలకు భిన్నంగా పాప్యులర్ ఫ్రంట్ (ప్రజామోదం పొందిన కూటమి) అంశం ముందుకు వచ్చిందని స్పష్టత ఇవ్వడం అవసరం. ఏమైనా, మంగోలియాలోని జనతా ప్రజాతంత్రం ఇతర ఆసియా దేశాల ప్రజాతంత్రాలకు గుణాత్మకంగా భిన్నమైనదని దీని అర్థం కాదు.

E.M. జుకోవ్ I.Ya. లాట్కిన్ (Zlatkin) ప్రతిపాదనలలోని అనేక వైరుధ్యాలను ఎత్తి చూపాడు, అవి ఇవి:

1). మంగోలియా ప్రజా రిపబ్లిక్కులో సోషలిజం నిర్మాణం పూర్తి కావడానికి దగ్గరగా ఉన్నదనే అతని సూత్రీకరణపై.

సోషలిజం వైపుకు వేసే మొదటి ప్రభావవంతమైన అడుగు దేశాన్ని పారిశ్రామికీకరించడమని లెనిన్ మనకు బోధించాడు. USSR సహకారంతో మంగోలియా విజయవంతంగా పారిశ్రామికీకరణను చేపడుతున్నప్పటికీ వ్యక్తిగత పశువుల కాపరులుగా ఉన్న ప్రజలను సమిష్టీకరణ మార్గానికి పరివర్తన చెందడానికి కావలసిన షరతులను ప్రస్తుత మంగోలియా పారిశ్రామికాభివృద్ధి ఇవ్వగలదా? E.M. జుకోవ్ అనేక పత్రాల ఆధారంగా మంగోలియాలో సోషలిజాన్ని గురించి మాట్లాడడం ఇప్పటికీ తొందరపాటు అవుతుందని నిరూపించాడు.

2). సోవియట్ రైతాంగ పాలనగా మంగోలియా లోని ప్రజా పాలన లక్షణంపై,

1927-1940 మధ్య కాలంలో (అక్కడ కార్మికవర్గం లేనప్పుడు) మంగోలియా లోని ప్రజా పాలన చరిత్రను పరిగణనలోకి తీసుకుని కార్మికవర్గ నాయకత్వామో లేక బూర్జువా వర్గ నాయకత్వామో లేకుండా రైతాంగ పాలన ఎక్కువ కాలం మానలేదని E.M. జుకోవ్ ఎత్తిచూపాడు. పెట్టుబడిదారీ యేతర అభివృద్ధి పంధా అనే బోధనా సారమంతా రైతాంగ జనాభాతో వెనుకబడి ఉన్న దేశంలో విజయవంతమైన సోషలిస్టు దేశ కార్మికవర్గం చేపట్టింది అని.

USSR ఇచ్చిన స్వలాభాపేక్ష లేని, సైద్ధాంతిక మరియూ రాజకీయ సహకారం మంగోలియా ప్రజానుకూల పాలనకు రైతాంగ సోవియట్ల పాలనకు కార్మికవర్గ నాయకత్వాన్ని అందించింది. దాని ఫలితంగా USSRతో స్నేహం మరియూ కూటమి సూత్రాలను స్థిరంగా అనుసరిస్తున్న మంగోలియా ప్రజాతంత్ర పాలన మార్క్సిస్టు ప్రజా విప్లవ పార్టీ నాయకత్వంలో కార్మిక వర్గ మరియూ రైతాంగ విప్లవాత్మక-ప్రజాస్వామ్య నాయకత్వం యొక్క విధులను నెరవేర్చడం ప్రారంభించింది.

కార్మికవర్గం లేని దేశాలలో రైతాంగ ప్రజాతంత్రం సాధ్యమౌతుందనే లాట్కిన్ యొక్క సూత్రీకరణ కూడా వివాదాస్పదమైనదే.

కామ్రేడ్ లాట్కిన్ తన ప్రతిపాదనలలో చేసిన అనేక తప్పుడు సూత్రీకరణలపై, ప్రత్యేకించి అన్ని తూర్పుదేశాలనూ సోవియట్ యూనియన్ తో మైత్రికి ఐక్యం చేసే జాతీయ విముక్తిపోరాటాలలోని సాధారణ ప్రయోజనాలను తిరస్కరించడంపై కామ్రేడ్ E.M. జుకోవ్ మన దృష్టిని ఆకర్షించాడు. ప్రధాన

ప్రతిపాదనలోని అనేక అంశాలను వివరించే, మెరుగుపరిచే, సరిచేసే విలువైన అనేక సూచనలు/ వ్యాఖ్యలు చేయాడాన్ని E.M. జుకోవ్ గుర్తించాడు. చైనా విప్లవానుభావం యొక్క ప్రాముఖ్యతాంశాన్ని మరొకమారు సూచిస్తూ, చైనా అనుభవాన్ని తక్కువ చెయ్యడం అసంబద్ధమని E.M. జుకోవ్ ఎత్తిచూపారు. దాని ప్రాముఖ్యత చాలా గొప్పది కానీ దానిని అన్ని ఆసియా దేశాలకూ వర్తించే సార్వజనీన నమూనాగా ఎవ్వరూ ప్రతిపాదించరాదు.

మన ముందున్న ప్రశ్నలన్నిటినీ చర్చలలో పూర్తిగా పరిష్కరించడం సాధ్యం కాదని E.M. జుకోవ్ ఎత్తి చూపాడు. కానీ చర్చల ఫలితంగా జనతా ప్రజాతంత్రాల అభివృద్ధికి సంబంధించిన, ప్రాముఖ్యతా స్థాయి మరియు అధ్యయన స్థాయి లేదా ఈ ప్రశ్నకో ఆ ప్రశ్నకో సంబంధించిన నిర్లక్ష్యం వంటి అనేక ప్రశ్నలను పరిష్కరించవచ్చు.

E.M. జుకోవ్ ప్రధాన ప్రతిపాదన చేసిన తరువాత జరిగిన చర్చలలో తూర్పు దేశాల లోని జనతా ప్రజాతంత్రాలలో మధ్య మరియూ ఆగ్నేయ యూరపు దేశాలలోని జనతా ప్రజాతంత్రాలతో ఉన్న సాధారణ లక్షణాలు మరియూ వాటి ప్రత్యేక లక్షణాలపైనా మరియూ సాధారణంగా జనతా ప్రజాతంత్ర వ్యవస్థల అభివృద్ధిలో ఉన్న సాధారణ దశలపై వెలుగు సారించారు.

చర్చల సందర్భంలో పెట్టుబడిదారీ యేతర పంథా అనే భావన యొక్క సారాంశం గురించి వివరణ ఇచ్చారు, ఈ భావననను భారత్, చైనా వంటి దేశాలకు వర్తించడంలో కొందరు కామ్రేడ్ల నుండి వచ్చిన కొన్ని అనుమానాలను చివరకు అధిగమించారు.

ఇతర తూర్పు దేశాల జాతీయ విముక్తి ఉద్యమాల అభివృద్ధికి చైనా విప్లవ ప్రాముఖ్యతను గురించి అందుబాటులో ఉన్న వాస్తవ సమాచారం ఆధారంగా విస్తృతంగా చర్చించారు, మరియూ ఈ అనుభవాలను ఇతరదేశాలకు వర్తింపజేయటం విషయంపై వివరణ ఇచ్చారు.

ఇతర అంశాలను/ ప్రశ్నలను ఉదహరించడం జరిగిందే కాని లోతుగా చర్చ జరగనివి: జనతా ప్రజాతంత్రాల మూలాలు మరియూ బూర్జువా-ప్రజాతంత్ర విప్లవాలను సోషలిస్టు విప్లవాలుగా అభివృద్ధి చెయ్యడం. తూర్పు దేశాలలోని జాతీయ ఉద్యమాల యొక్క సైద్ధాంతిక మరియూ ఆచరణాత్మక అంశాలపై సోవియట్ మేధావులు ఎంతటి గొప్ప ఆసక్తిని చూపారో, మరియూ తూర్పు దేశాలలో జనతా ప్రజాతంత్రాలకై జరుగుతున్న పోరాటాల పాత్ర మరియు ధృక్పధాల యొక్క సరైన అవగాహన కోసం ఈ ప్రశ్నల యొక్క గొప్ప ప్రాముఖ్యత ఏమిటో బహిర్గతం ఈ చర్చ బహిర్గతం చేసింది. ఇంకా అనేక అంశాలను, ప్రత్యేకించి జనతా ప్రజాతంత్ర పోరాటం యొక్క వివిధ దశలను, అలాగే ఏదో ఒక దేశంలో ప్రజలు విజయం సాధించడం వలన స్థాపించిన జనతా ప్రజాతంత్ర వ్యవస్థ యొక్క పాత్రను అర్థం చేసుకోవడానికి కావలసిన, వివిధ తూర్పు దేశాల ప్రత్యేక లక్షణాలను గురించి అధ్యయనం చెయ్యవలసిన అవసరాన్ని ఈ చర్చ స్పష్టం చేసింది.

USSR యొక్క సైన్సు అకాడమీ లోపల ఉన్న ప్రాచ్య దేశాల అధ్యయన కేంద్రం (Institute of Oriental Studies within the Academy of Sciences of the USSR) మరియూ ఇతర ప్రాచ్య దేశాల అధ్యయన కేంద్రాల అత్యంత ప్రాముఖ్యత గల కర్తవ్యాలలో ఈ అంశాలను/ ప్రశ్నలను శాస్త్రీయంగా వివరించడం.

'Izvestiya Akademii Nauk SSSR', Seriya Istorii i Filosofii, Vol. IX, No. 1 (1952) pp. 80-87. Translated from the Russian by 'Inter'.

www.revolutionarydemocracy.org

*****